W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

30-1-2026





## కేసీఆర్‌కి నోటీసులివ్వడం శోచనీయం



ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు రావలసిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని పిలవడం తీవ్ర సూచనయమని ఇది రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట అని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర గురువారం విడుదల చేసిన ప్రకటనలో మండిపడ్డారు. సిట్ విచారణ టీవీ సీరియల్స్ ను తలపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారంలో పాలకులు ఘోరంగా విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.

03

# డబ్బుందా.. అయితే సరే...!

- ఎన్నికలకు డబ్బే ప్రధానమంటూ చర్చ
- ఖర్చుకు లెక్క వేసుకుంటున్న వైనం
- కొందరు ఇప్పటికే డబ్బులు సిద్ధం చేసుకున్న అభ్యర్థులు
- చర్చనీయంశంగా మారిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు

06



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో భద్రాద్రి జిల్లా కేంద్రంలో రాజకీయ వాతావరణం హీటెక్కింది. ఈ ఎన్నికల్లో పైసల ప్రాతిపదికనే రాజకీయ నడుస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చు చేసే స్థాయి ఉందా..? ఉంటే ఎలా ముందుకు పోవాలి అనే అంశాన్ని పరిగణంలోకి తీసుకొని ఎంపిక చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు ఇల్లందు అశ్వరావుపేట డివిజన్, వార్డుల్లో సర్వేలు నిర్వహించినప్పటికీ అంతిమంగా డబ్బులే ప్రధానంగా మారాయని పలువురు చర్చించుకుం టున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో అభ్యర్థుల ఎంపికలో డబ్బే కొలమానంగా సాగుతుందని బహిరంగంగా చర్చ నడుస్తుంది.

భద్రాద్రి బ్యూరో, మహా




02

## ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు--2026ను పారదర్శకంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు ఎంసిఎంసి అంశాలు ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.



04

## ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు.



# పొదుపు సంఘాలకు బ్యాంక్ లావాదేవాలపై అవగాహన సదస్సు



**సత్తుపల్లి, మహా:** తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో నాబార్డ్ సౌజన్యంతో సత్తుపల్లి శాఖ మేనేజర్ రమేష్ సారధ్యంలో మండల పరిధిలోని కిష్టారం, యాతాల కుంట, రేజర్ల గ్రామాలలో పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి.ఎస్.ఆర్ గ్రామీణ మీడియా కళాకారుల బృందంతో వేదికను ఏర్పాటుచేసి వినియోగదారులకు అర్థమయ్యే రీతిలో దృశ్య రూపకంగా బ్యాంకు రుణాలు, లావాదేవీలను వివరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాఖ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ పొదుపు సంఘాలు బ్యాంకు ఖాతా నుండి జరిపే లావాదేవీలు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పథకాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎస్.బి.ఐ జనరల్ ఇన్సూరెన్స్ పథకాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఫీల్డ్ ఆఫీసర్ మారోజు తరుణ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వినియోగదారులకు అందించే గోల్డ్, క్రాఫ్, హౌసింగ్, డ్వాక్రా రుణాలపై వడ్డీ రాయితీలను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఓటిపి లను ఇతరులకు పంపించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండు రోజుల ప్రభుత్వ సెలవులు ప్రకటించాలి

**దమ్మపేట ,మహా:** ఆదివాసుల ఆరాధ్యదైవం మేడారం సమ్మక్క ,సారలమ్మ ల జాతరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించాలని ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అద్యక్షులు కుర్సం రామారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఆయన ఓ ప్రకటన చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఆధ్యాత్మిక గుర్తింపుగా, ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క--సారక్క మహాజాతర ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం అరణ్యంలో అతి వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ మహాజాతర కేవలం ఆదివాసీ ప్రజల పండుగ మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతి--సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. సమ్మక్క--సారక్కలు ఆదివాసీ సమాజానికి తల్లిదేవతలుగా, న్యాయం--త్యాగం--సమానత్వానికి ప్రతిరూపాలుగా పూజింపబడుతున్నారు. ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచే కాకుండా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. అయితే, ఈ పవిత్ర మహాజాతరలో పాల్గొనాలనుకునే లక్షలాది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రభుత్వ సెలవులు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ప్రజల విశ్వాసాలను, భావోద్వేగాలను దెబ్బతీసే పరిస్థితిగా మారుతోంది. అందుకే, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గౌరవపూర్వకంగా డిమాండ్ చేస్తోంది. మా డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి.

# బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జోరు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వనమా, మాజీ ప్రభుత్వ విప్ రేగాల సమక్షంలో గురువారం పలువురు యువకులు బీఆర్ఎస్ లో చేరారు. కొత్తగూడెం 29వ వార్డ్ న్యూగొల్లగూడెంకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మల్హోత్రా సాగర్ ఆధ్వర్యాన సుమారు 50 మంది యువకులకు రవిచంద్ర, వెంకటేశ్వరరావు, కాంతారావులు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కొత్తగూడెం తెలంగాణ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సాగర్ వెంట వసంత్, నాగరాజు, దిలీప్, బలరామ్, రవి, ప్రకాష్, మహేష్, రాంబాబు, అబ్బు, షాన్ తదితరులు పాల్గొన్నారు.



# సేవకు చిరునామా.. పాల్వంచ నవ లిమిటెడ్






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పాల్వంచ నవ భారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వారు సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా గురువారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాల బూర్గంపహాడ్ నందు వాష్ రూమ్స్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బూర్గం పహాడ్ తహసీల్దార్ కెఆర్.కెవి ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలకు నవ అధించిన సహకారల గురించి ప్రస్థావిస్తూ విద్యార్థులకు నవ అధిస్తున్న సదుపాయలను అభినందించారు. అనంతరం నవ లిమిటెడ్ హెడ్ సి.ఎస్. ఆర్, సి హెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో నవ లిమిటెడ్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరిస్తూ కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ప్రయోగ శాలలు ప్రయోగ పరికరాలను అందించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాటానికి నైపుణ్యం గల ఉపాధ్యయులను నియమించినట్టు చెప్పారు. అలాగే విద్యరులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేసినట్లుగా పేర్కొన్నారు. 39 ప్రభుత్య పాఠశాలల విద్యార్థులు మరుగుదోడ్లు లేక ఇబ్బంది పడుతుంటే వారికి వాష్రూమ్స్ హ్యాండ్వాష్ ఫెసిలిటీస్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా నవ విద్యార్థుల కోసం ఎన్నో మంచి కార్యక్రమలను చేపట్టడం జరిగిందని చెప్పారు. పాఠశాల ప్రధనోపాధ్యాయురాలు పివి గీతాజ్యోతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి మౌలిక సదుపాయలు కల్పించడంలో నవ ఎంతో కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ సివిల్ కరుణాకర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఫిర్యాదులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## జిల్లా ఎన్నికల అధికారి జితేష్ పాటిల్



**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు--2026ను పారదర్శకంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు ఎంసిఎంసి అంశాలు ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు.



# కొత్వాల సతీమణి నామినేషన్ దాఖలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పాల్వంచ 46 వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి కొత్వాల విమలా దేవి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పాత పాల్వంచ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి పాల్వంచ లోని పాత మున్సిపల్ కార్యాలయంలో విమలా దేవి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేసీఆర్‌కి నోటీసులివ్వడం శోచనీయం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు రావలసిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని పిలవడం తీవ్ర సూచనయమని ఇది రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట అని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర గురువారం విడుదల చేసిన ప్రకటనలో మండిపడ్డారు. సిట్ విచారణ టీవీ సీరియల్స్ ను తలపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారంలో పాలకులు ఘోరంగా విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. అవినీతిలో కూరుకుపోయి కుంభకోణాల మయం అయిన రేవంత్ సర్కార్ దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల తన సుపరిపాలనలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై చేస్తున్న దుర్మార్గ ప్రచారంలో భాగమే ఈ నోటీసులని అన్నారు. తెలంగాణ యావత్ ప్రజల గుండె చప్పుడు కేసీఆర్ ను టార్గెట్ చేసి ఎలాంటి సంబంధం లేని కేసులో విచారించాలనే కుట్ర దుర్మార్గమన్నారు. ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేసి తమ పార్టీ నాయకులపై విచారణల పేరిట దాడులకు దిగడం తీవ్ర ఆక్షేపణీయం అన్నారు. నాలుగు కోట్ల ప్రజల అభిమాన నాయకులు కేసీఆర్ పై చేస్తున్న నిందారోపణలకు ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారన్నారు. నోటీసులు విచారణల పేరుతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ శ్రేణుల పోరాటం ఆగదన్నారు. ఎన్ని కుట్రలు, డైవర్షన్లు చేసినా ప్రభుత్వ అవినీతి కుంభకోణాలపై తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందన్నారు. విచారణ జరిగే వరకు



ఉద్యమం కొనసాగుతుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.





## వాష్ రూమ్స్ ప్రారంభోత్సవం

**బూర్గంపహాడ్ మహా:** నవ భారత్ ఏనర్జీ ఇండియా లిమిటెడ్, పాల్వంచ వారి సహకారంతోనవ భారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పాల్వంచ వారు సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా నేడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల బూర్గంపహాడ్ నందు గురువారం నాడు వాష్ రూమ్స్ ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహసీల్దార్ బూర్గంపహాడ్ కె ఆర్.కె వి ప్రసాద్ విచ్చేశారు. పాఠశాల ప్రధనోపాధ్యా యురాలు పి వి గీతాజ్యోతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి మౌలిక సదుపాయలు కల్పించడంలో నవ ఎంతో కృషి చేసిందని తెలిపారు. ముఖ్య అతిథి తహసీల్దార్ బూర్గంపహాడ్ కె ఆర్.కె వి ప్రసాద్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్య పాఠశాలకు అధించిన సహకారల గురించి ప్రస్థావిస్తూ, విద్యార్థులకు నవ అధింస్తున్న సదుపాయలను అభినధించారు. అనంతరం నవ లిమిటెడ్ హెడ్ సి.ఎస్. ఆర్, సి హెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్య పాఠశాలలో నవ లిమిటెడ్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరిస్తూ కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ప్రయోగ శాలలు మరియు ప్రయోగ పరికరాలు అందించారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాటానికి నైపుణ్యం గల ఉపాధ్యయులను నియమించారు. అలాగే విద్యరులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేశారు. 39 ప్రభుత్య పాఠశాలల విద్యార్థులు మరుగుదోడ్లు లేక ఇబ్బంది పడుతుంటే వారికి వాష్రూమ్స్ మరియు హ్యాండ్వాష్ ఫెసిలిటీస్ కూడా ఇవ్వడం జరిగింది. ఇలా నవ విద్యార్థుల కోసం ఎన్నో మంచి కార్యక్రమలను చేపట్టడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైసెన్ ఆఫీసర్ ప్రసాద్,అసిస్టెంట్ మేనేజర్ సివిల్ కరుణాకర్ సి ఎస్ ఆర్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సింగరేణి సిఎస్ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధి

- గుర్తింపుగా బీకన్ ఆఫ్ హోప్ అవార్డు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేసినందుకు గుర్తింపు
- జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు బహూకరణ
- ఐదేళ్లలో 15 కోట్ల రూపాయలకు పైగా సిఎస్ఆర్ నిధులతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు చేయూత







**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి సామాజిక భాధ్యత కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించింది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టణాలు, గిరిజన గ్రామాల్లో చేపట్టిన సీఎస్ఆర్ పనులకు ప్రశంసగా బీకన్ ఆఫ్ హోప్ అనే అవార్డును పొందింది. ఇటీవల భద్రాచలం ట్రైబల్ భవన్ లో జరిగిన సీఎస్ఆర్ సమిట్ లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఈ అవార్డును సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జి.వెంకట కిరణ్ కుమార్ కు, సీఎస్ఆర్ అధికారి గట్టు స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సేవలను ప్రశంసించారు. సింగరేణి సంస్థ గత ఐదేళ్ల కాలంలో 15 కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి పాఠశాలల భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రజోపయోగమైన అనేక పనులను చేపట్టిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సంస్థకు బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇదే విధంగా సింగరేణి సంస్థ అన్ని జిల్లాల్లోనూ కోట్లాదిరూపాయలు వెచ్చించి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు విద్యా, వైద్యాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులతో సేవలందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**సత్తుపల్లి, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవాడికి జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులైన బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, వేములపల్లి మధు రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ విజయకుమార్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్లకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధికి పార్టీలు అడ్డం కాకూడదని, ఇందిరమ్మ ఇల్లు, ప్రతి ఇంటికి ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ల పై రాయితీలతో ప్రతి పేదవాడి ఇంటిని సందర్శిస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## మహర్షి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తికి కృత్రిమ కాలు అమరిక

**పినపాక/కరకగూడెం,మహా:** ఓ రోడ్డు ప్రమాదం ఆ వ్యక్తి జీవితాన్ని అతలాకుతలం చేసింది... గత కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన యాక్సిడెంట్ లో ఎడమ కాలు ను కోల్పోయిన ఆ వ్యక్తి అచేతనంగా మారాడు.ఈ నేపథ్యంలో నేను ఉన్నాను అంటూ పినపాక మండలానికి చెందిన మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు తోలెం శ్రీనివాసరావు ముందుకు వచ్చారు.వివరాలు... కరకగూడెం మండలం గోళ్లగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు ముదురుకాళ్ల సారంగపాణి2019లో జరిగిన రోడ్డు ప్రమాదం లో తన ఎడమ కాలు కోల్పోయాడు. ఆ నాటి నుంచి కాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు తోలెం శ్రీనివాసరావు బాధిత వ్యక్తి ని పరామర్శించారు.సారంగపాణి దుస్థితి దాతల దృష్టి కి తీసుకవేళ్ళారు.ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్టం విజయవాడకు చెందిన దాతలు శ్రీనివాసరావు, కస్తూరి దంపతులు సారంగపాణి కి కికృత్రిమ కాలు అమరిక కు ఆర్ధిక సహాయం అందించారు.కాగా జున్ను నాగరాజు అనే వ్యక్తి సహాయం తో ,విజయవాడలో ని ఇవోల్యూషన్ సెంటర్ లో మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు తోలెం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సారంగపాణి ఎడమ కాలుకు కృత్రిమ కాలు అమర్చారు. ఈ సందర్భంగా దాతలకు, మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు శ్రీనివాసరావుకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ముందుకు వస్తే మరింతమంది నిరుపేదలకు సేవ చేస్తానని మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు.

## ఫుట్‌పాత్‌లపై దూసుకెళ్తున్న కర్ర ట్రాక్టర్లు



**బూర్గంపహాడ్ మహా:** రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌లపై జామాయిల్ కర్రలతో నిండిన ట్రాక్టర్లు అధిక ఓవర్‌లోడ్‌తో, అధిక వేగంతో దూసుకెళ్తుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ట్రాక్టర్ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. నిబంధనలకు విరుద్ధంగా ఫుట్‌పాత్‌లపై ప్రయాణిస్తూ, మానవ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు కర్ర ట్రాక్టర్ల తీరు ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల పిల్లలు, వృద్ధులు, మహిళలు ఈ ప్రమాదకర పరిస్థితుల్లో భయాందోళనలకు గురవుతున్నారు. అధిక ఓవర్‌లోడ్‌తో పాటు ఓవర్ స్పీడ్‌లో ట్రాక్టర్లు నడపడం వల్ల ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశముందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు మార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో రవాణా శాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, అక్రమంగా నడుస్తున్న కర్ర ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేయాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పకడ్బందీ ఏర్పాట్లతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

### ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం/భద్రాద్రి బ్యూరో, మహా:** ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్ధులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ పరిశీలన అప్పీళ్ళ పరిష్కారం గుర్తుల కేటాయింపు పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు గోడ పత్రాలు ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెన్స్ లో నివృత్తి చేసుకోవచ్చని ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్య పరిష్కారం

## నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన విద్యుత్ శాఖ

## కృతజ్ఞతలు తెలిపిన గ్రామ సర్పంచ్ కొర్సా రమేష్



**జూలూరుపాడు, మహా:** విద్యుత్ ఓవర్ లోడ్ తో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల సమస్య ను ఆ గ్రామ నూతన సర్పంచ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మండల పరిధి అనంతారం గ్రామంలో గత కొన్ని నెలలు గా విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ కొర్సా రమేష్ తక్షణమే మండల విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను గురువారం ఏర్పాటు చేపించి విద్యుత్ సమస్యను పరిష్కరించారు. వెంటనే స్పందించి సమస్య ను పరిష్కరించిన ఏడిఈ రవికుమార్, ఏఈ ప్రవీణ్, లైన్మెన్ వినోద్ కు గ్రామ సర్పంచ్ కోర్సా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషిచేసిన సర్పంచ్ రమేష్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావెళ్ల సత్యం, గాజుల రామారావు, గ్రామ లైన్మెన్ లు యదల్లపల్లి వెంకటేశ్వర్లు, కుంజా గోపాల్, విద్యుత్ అధికారి వినోద్ పాల్గొన్నారు.

# మైనర్లూ... వాహనాలు నడపకండి



**భద్రాచలం మహా:** మైనర్లకు వాహనాలు ఇచ్చి నడపనివ్వడం వారి ప్రాణాలతో పాటు వారి భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెట్టడమేనని భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య తల్లిదండ్రులను హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం భద్రాచలం పట్టణంలోని నన్నపనేని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొర్రాజుల గుట్టలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనకంచి శ్రీనివాసరావు గారి అధ్యక్షతన నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగాలని, విద్యతో పాటు జీవన నైపుణ్యాలు, రోడ్డు భద్రత వంటి అంశాలను కూడా ఆచరణలో పెట్టాలని సూచించారు. మైనర్ వయస్సులో వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలు ప్రమాదాలకు దారి తీసి కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తాయని తెలిపారు. మైనర్ డ్రైవింగ్‌కు పాల్పడిన వారిపై చట్టబద్ధమైన కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై కఠిన పర్యవేక్షణ వహించి, చట్టాలను గౌరవించేలా వారికి సరైన మార్గనిర్దేశనం చేయాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ జవ్వాది వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ, విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు లేదా సైకిల్ తొక్కేటప్పుడు ఎడమ వైపునే వెళ్లాలని సూచించారు. రోడ్డును ఒక వైపు నుంచి మరో వైపుకు దాటే సమయంలో కుడివైపు--ఎడమవైపు--మళ్లీ కుడివైపు చూసుకొని జాగ్రత్తగా దాటాలని తెలిపారు. అలాగే సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని, మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించి, నిద్ర మత్తులో లేదా అతి వేగంతో వాహనాలు నడపరాదని సూచించారు. ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు, పెద్దలకు, కుటుంబ సభ్యులకు తెలియజేసి రోడ్డు ప్రమాదాలకు కారణం కాకూడదని, ప్రాణమే అన్నిటికంటే విలువైనదని విద్యార్థులకు వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలను కాపాడే హెల్మెట్, సీట్‌బెల్ట్‌లను తప్పనిసరిగా సరైన విధంగా వినియోగించాలని తెలిపారు. అదేవిధంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డుపై ఉన్న ట్రాఫిక్ గుర్తులు, సూచికలను గుర్తుపెట్టుకొని వాటిని కచ్చితంగా పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధనకొండ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు.



## ఆడపిల్లల సంరక్షణ భద్రతపై

# అవగాహన సదస్సు

**బూర్గంపహాడ్ మహా:** మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల పైన, ఆడపిల్లల సంరక్షణ, భద్రత అంశాల పైన బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల లో ప్రిన్సిపాల్ వెంకట గీతా జ్యోతి అధ్యక్షతన గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులోమిషన్ శక్తి స్కీమ్ -- బి బి బిపి-- బాల్య వివాహ ముక్త భారత్ ప్రత్యేక అవగాహనా కల్పించారు. బాల్య వివాహ నిషేధ చట్టం -- 2006,బాలల హక్కులు, సోషల్ మీడియా పై అవగాహన,బేటీ బచావో బేటీ పడావో, లింగ సమానత్వం, ఫోక్సో చట్టం, అమ్మాయి విద్య ప్రాధాన్యం సేఫ్ టచ్, అన్‌సేఫ్ టచ్, బాల, మహిళల అక్రమ రవాణా,బాల కార్మిక నిషేధ చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం కల్పించే కొన్ని హెల్ప్ లైన్ల వివరాలను వెల్లడించారు. టోలు ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లు వయోవృద్ధుల హెల్ప్ లైన్-14567,మహిళల హెల్ప్‌లైన్ -- 181,చైల్డ్ హెల్ప్‌లైన్ -- 1098,సైబర్ క్రైమ్ -- 1930,పోలీస్ నంబర్ -- 100 ల ద్వారా సమాచారం ఆయా సందర్భాలను బట్టి అందించాలని వివరించారు. బాల్యవివాహాల నిషేధ చట్టం--2006 ప్రకారం, అమ్మాయి 18 సంవత్సరాలు, అబ్బాయి 21 సంవత్సరాలు పూర్తికాకముందే వివాహం జరిపితే కలిగే నష్టాల గురించి, అలాగే, బాల్య వివాహాలను నిరోధించడం ద్వారా పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవడానికి ఎలా సహాయపడుతుందో కూడా వివరించారు. అదేవిధంగా, చట్టం ఉల్లంఘించి బాల్యవివాహాలు జరిపిన పక్షంలో బాల్య వివాహం జరిపించిన వారు దానికి ప్రోత్సహించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందని శిక్షలు గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ఈడబ్ల్యు జిల్లా మిషన్ సమన్వయకర్త కె.సంతోష రూప, జెండర్ స్పెషలిస్ట్ ఎస్.సౌజన్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి దహనం

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి జిల్లాలోని 8 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజిల నిషేధిత గంజాయిని గురువారం తల్లాడ మండలం గోపాలపేటలోని బయో డిస్పోజల్ ప్లాంట్ లో పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుబడిన గంజాయిని దగ్ధం చేశారు. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగిందన్నారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని ఈ విధంగా ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కెసిఆర్‌కు నోటీసులు

**భద్రాద్రి బ్యూరో, మహా:** తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సీట్ పోలీసులు నోటీసులు జారీ చేయడం విచారకరమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ గురువారం కొత్తగూడెం విద్యానగర్ కాలనీ ఖమ్మం-కొత్తగూడెం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుల నాయకత్వాన బీఆర్ఎస్ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాంగ్రెస్ సర్కార్ పనితీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు, అభివృద్ధి ప్రధాత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని ఖండించారు. ఫోన్ ట్యాపింగ్ అంటూ కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులిచ్చి విచారణకు పిల్వడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నాయకులు గోబెల్స్ మాదిరిగా తప్పుడు ప్రచారం చేయడం శోచనీయమన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాలు సాధించడం, మునిసిపాలిటీలలో కూడా ప్రధాన ప్రతిపక్షానికి సానుకూల పరిస్థితులు కనిపిస్తుండడంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, నాయకులు నవతన్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల సందడి

## కాంగ్రెస్ సిపిఐ బిజెపి నుండి నామినేషన్ల దాఖల పర్వం

## అభ్యర్థులతో కళకళలాడిన నామినేషన్ల కౌంటర్లు





**భద్రాద్రి బ్యూరో, మహా:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నామినేషన్ల సందడి ఊపందుకుంది. మొదటిరోజు కొందరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయగా గురువారం మాత్రం రెండో రోజు పెద్ద ఎత్తున పోటీలో నిలబడే అభ్యర్థులు తమ నామినేషన్లను పెద్ద ఎత్తున దాఖలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు సైతం నామినేషన్ వేశారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ లో ఏర్పాటు చేసిన నామినేషన్ల కౌంటర్లలో అభ్యర్థులు దాఖలు చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఇప్పటికే ఆయా పార్టీల అభ్యర్థులకు బి-ఫాం పత్రాలు అందజేసేందుకు పార్టీలు తలమూనికలు అయ్యారు. శుక్రవారం పూర్తిస్థాయిలో నామినేషన్ అభ్యర్థులు దాఖలు చేసే అవకాశం ఉంది.



# డబ్బుందా.. అయితే సరే...!

**భద్రాద్రి బ్యూరో, మహా:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో భద్రాద్రి జిల్లా కేంద్రంలో రాజకీయ వాతావరణం హీటెక్కింది. ఈ ఎన్నికల్లో పైసల ప్రాతిపదికనే రాజకీయ నడుస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చు చేసే స్థాయి ఉందా..? ఉంటే ఎలా ముందుకు పోవాలి అనే అంశాన్ని పరిగణంలోకి తీసుకొని ఎంపిక చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు ఇల్లందు అశ్వరావుపేట డివిజన్, వార్డుల్లో సర్వేలు నిర్వహించినప్పటికీ అంతిమంగా డబ్బులే ప్రధానంగా మారాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో అభ్యర్థుల ఎంపికలో డబ్బే కొలమానంగా సాగుతుందని బహిరంగంగా చర్చ నడుస్తుంది. కొన్ని చోట్ల ఏళ్లు కష్టపడిన నాయకులు, కార్యకర్తలు ఉన్నప్పటికీ సర్వేల్లో పనితీరు మెరుగ్గా లేదని పక్కకు పెడుతున్న పరిస్థితి నెలకొంది. రిజర్వేషన్లు కలిసొచ్చినా, కోరుకున్న డివిజన్లో టికెట్ రాకపోవడంతో మరో చోట నుంచి పోటీకి దిగాల్సి వస్తుందని కొంతమంది పోటీ దారులు వాపోతున్నారు. కార్పొరేటర్ పోటీ చేయాలంటే అభ్యర్థులకు రూ.40నుం చి రూ.60లక్షల వరకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొందరు సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. పోలింగ్ సమయంలో ఓటర్లకు డబ్బులు, మద్యం తదితరాలకే భారీగా రూ.లక్షల్లో ఖర్చు చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఖర్చుల కోసం కొందరు అభ్యర్థులు ఆస్తులను తాకట్టు పెట్టి రూ.లక్షల్లో అప్పు తెచ్చుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. కొందరైతే ప్రైవేటు ఫైనాన్సోలో లోన్లు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక పోలింగ్ నాటికి డబ్బు కోసం ఇప్పటి నుంచే సర్దుబాటు చేసుకుంటున్నారు. టికెట్ తెచ్చుకోవడం ఒక ఎత్తయితే పోటీలో నిలబడి గెలవడం మరో ఎత్తుగా మారిందని ఎన్నికల బరిలో ఉన్న కొందరు అభ్యర్థులు మాట్లాడుకోవడం గమనార్హం.

